


వైఎస్ జగన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మాజి ఎమ్మెల్యే అన్నా

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 19 బుధవారం సంపుటి : 29 సంచిక : 65

# డంపింగ్ యార్డ్ లో వ్యర్థాలను దహనం చేయొద్దు




- డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్
- అగ్ని కథనాలకు ఎట్టకేలకు స్పందించిన యంత్రాంగం


(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

ఆ గ్రామంపై పగ పట్టిన పొగ శీర్షికన అగ్ని ప్రచురించిన కథనానికి ఎట్టకేలకు మునిసిపల్ యంత్రాంగంలో కదలిక వచ్చింది.వరుసగా అగ్ని కథనాలు ఇవ్వడం తో పాటు,దరిమడుగు గ్రామ ప్రజలు పిర్యాదు లు చేయడం తో మునిసిపల్ కమిషనర్ నారాయణరావు ఎట్టకేలకు స్పందించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం వచ్చిన సందర్భంగా కూడా గ్రామ ప్రజలు సీఎం వద్ద ఫిర్యాదు చేశారు. దీంతో అధికార యంత్రాంగం డంపింగ్ యార్డ్ ను సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులు,వ్యర్థాల నిల్వలను మంగళ వారం పరిశీలించారు. కమిషనర్ నారాయణరావు అక్కడి సిబ్బందితో మాట్లాడు తూ ఘన వ్యర్థాలను ఇలా ప్రతి రోజు ఎవరు దహనం చేయమన్నారు అంటూ మందలించారు. ఈ పొగ తో చుట్టుపక్కల ఉండే గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అనే విషయాన్ని ఎందుకు గుర్తించ లేదంటూ వారిపై మండిపడ్డారు. ఇకనుండి ఘన వ్యర్థాలను నిల్వ చేయాలే తప్పా దహనం చేయొద్దు అంటూ హెచ్చరించారు. అక్కడ పనుల పర్యవేక్షణ కోసం సచివాలయ సిబ్బందిని కేటాయించినట్లు అనంతరం ఆయన అగ్ని ప్రతినిధికి తెలిపారు. నలుగురు సచివాలయ సిబ్బంది నిరంతరం డంపింగ్ యార్డ్ లో పనులను పర్యవేక్షిస్తారని, ఇక నుండి పొగ రాకుండా చూసుకుంటామని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు కాగా మార్కాపురం పట్టణానికి సంబంధించిన చెత్త దాదాపు రోజుకు నలబై టన్నుల వరకు డంపింగ్ యార్డ్ కు చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు గా నిల్వ ఉంచుతున్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్ కు వెళ్ళే దారిలో వేస్తున్న చెత్తను తొలగించారు. ఇక నుంచి యార్డ్ బయట చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే కనీసం వారం రోజుల పాటు వాటరింగ్ చేస్తేనే నిప్పు రాజుకోకుండా చేయవచ్చు అని అధికారులు చెబుతున్నారు. ఈ డంపింగ్ యార్డ్ వల్ల దరిమడుగు గ్రామంతో పాటు బోడపాడు,పెద్ద నాగులవరం,నికరంపల్లె,

2 లో


AGNI NEWS
ఆ గ్రామం పై పగ పట్టిన పొగ ...!
- పొగ చంపేస్తుంది
- జబ్బుల బారిన పడుతున్న జనం
- పట్టించుకోని అధికార గణం
సి ఎల్ ఆర్ సి కార్యాలయంలో డ్వామా విజిలెన్స్ అధికారి ఝాన్సీ రాణి విచారణ
www.rkagninews.com
07 Feb 2025 - Page 1

## పోతురాజు కాలువ ఆధునీకరణ లో అవినీతి పై చర్యలు తీసుకోవాలి




- అసెంబ్లీ లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల


అగ్ని న్యూస్, ఒంగోలు (మార్చి 18): ఒంగోలు నగరం లోని పోతురాజు కాలువ, నల్ల కాలువ సమస్యలపై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మంగళవారం అసెంబ్లీ లో మాట్లాడారు.అలాగే ఒంగోలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై అసెంబ్లీలో దామచర్ల జనార్ధన్ రావు ప్రశ్నలు వేశారు. వీటిపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ మంత్రి నారాయణ సమాధానం ఇస్తూ పోతురాజు కాలువ ఆధునీకరణ లో అవినీతి జరిగిందని శాసన సభ్యులు సభ దృష్టికి తెచ్చారు.దీనిపై ఇరిగేషన్ శాఖ నుండి పూర్తి సమాచారాన్ని తీసుకొని అవినీతికి పాల్పడిన బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని సభకు హామి ఇచ్చారు. పోతురాజు కాలువ, నల్ల కాలువ ఆధునీకరణ

2 లో

## దోచుకో దాచుకో.....!

- అడ్డగోలుగా బిల్లులు డ్రా చేసుకున్న ఎంపీడీవో...
- వివాదాస్పదంగా మారిన ఎర్రగొండ పాలెం నియోజకవర్గం....
- నన్ను అడిగేది ఎవరు నేనే రాజు నేనే మంత్రి అంటున్న వైనం ...


Swaraj
Payment Voucher Detail
Voucher Date 20/02/2025
Account Head Expenditure Heads
Mode Of Payment Details
PFMS
Report generated through eGramSwaraj (http://egramswaraj.gov.in) on Sat, Feb 22, 2025 09:58:47 AM


Payment Voucher Detail
Mode Of Payment
PFMS Account Type:Bank Account No.:194112010000721 KATEPALLI SUBHASHINI
PFMS Account Type:Bank Account No.:194112010000721 MANDAL PARISHAD DEVELOPMENT OFFICER
Report generated through eGramSwaraj (http://egramswaraj.gov.in) on Thu, Mar 06, 2025 21:20:20 PM.
Designed & Developed by Panchayat Informatics Division, National Informatics Centre.

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 18): ఒకవైపు కూటమి ప్రభుత్వం అక్రమాలకు తావు లేదని న్యాయబద్ధంగా బాధ్యతలు నిర్వహించాలని అర్హులకు న్యాయం చేయాలని అక్రమాలకు పాల్పడవద్దని ఆదేశాలు జారీ చేసి ఉంది. కానీ అక్రమాలను అరికట్టవలసిన అధికారులే అక్రమాలకు తెర లేపారు. నియోజకవర్గంలోని పుల్లలచెరువు మండలంలో గడిచిన తొమ్మిది నెలల కాలంగా అక్రమాలకు కేంద్ర బిందువుగా మారింది. ఈ ప్రాంతంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతి అధికారి మరి ఎందుకనో అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రతి అధికారి న్యాయబద్ధంగా బాధ్యతలు స్వీకరించాలని ప్రభుత్వం ప్రజలు

2 లో

## వైఎస్ జగన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మాజి ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,ఒంగోలు(మార్చి 18) : రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ మరణించగా, పిచ్చమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించడానికి మేదరమెట్ల కు విచ్చేసిన వైస్సార్సీపీ అధ్యక్షులు, మాజి ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గం లో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై జగన్ ఆరా తీసినట్లు సమాచారం. అన్నా రాంబాబు వెంట, రాష్ట్ర వైకాపా నాయకులు, మాజీ ఎయంసీ చైర్మన్ షంషీర్ ఆలీబేగ్ కూడా ఉన్నారు.

## డంపింగ్ యార్డ్ లో వ్యర్థాలను దహనం చేయొద్దు

మొదటి పేజి తరువాయి

ఆటోనగర్ ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఈ యార్డ్ ను ఇక్కడ నుంచి మార్చే అవకాశాలు కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

### తప్పుడు లెక్కలు..?

డంపింగ్ యార్డ్ వద్ద ప్రతిరోజు ప్రోక్లైన్ తో చెత్త ఎత్తుతున్నట్లు అక్కడి కాంట్రాక్టర్ తప్పుడు లెక్కలు చెపుతున్నట్లు సమాచారం. వారానికి ఒక సారి పనులు చేస్తూ, ప్రతి రోజూ పనులు జరుగుతున్నట్లు లెక్కలు రాసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## పోతురాజు కాలువ ఆధునీకరణ లో అవినీతి పై చర్యలు తీసుకోవాలి

మొదటి పేజి తరువాయి

పనులు త్వరలోనే టెండర్లు పిలిచి ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.యువగళం లో మంత్రి నారా లోకేష్ హామీ మేరకు ఒంగోలు నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభానికి త్వరలోనే టెండర్లు నిలుస్తామని మంత్రి నారాయణ, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కు హామి ఇచ్చారు.

# దోచుకో దాచుకో....!

మొదటి పేజి తరువాయి ....

కోరుతుంటే నియోజకవర్గంలోని అధికారుల పనితీరు మాత్రం అందుకు విరుద్ధంగా మారింది. మండల స్థాయికి చెందిన ప్రతి అధికారి తమ  చేతుల( లంచాల ) ప్రతాపాన్ని చూపుతున్నారు. గత కొద్ది నెలలుగా నియోజకవర్గం యావత్తు అవినీతి ఆరోపణలు  వెల్లువెత్తుతూ సంబంధిత మండల స్థాయి అధికారులు సిబ్బంది సైతం సస్పెన్షన్ లకు గురి అయ్యి విధుల నుండి బహిష్కరించిన కూడా కొందరు అవినీతి అధికారుల పనితీరులో మాత్రం మార్పు రావడం లేదు. ప్రస్తుతం ఈ క్రమంలోని పుల్లలచెరువు మండలానికి చెందిన ఎంపీడీవో పై అనేక అవినీతి ఆరోపణలు హల్ చల్ చేస్తున్నాయి.  గతంలో ఎన్నడు లేని విధంగా నీకెంత నాకెంత అన్నరీతిలో ఆ మండల స్థాయి అధికారి తన బాధ్యతలను ప్రోటోకాల్ పాటించరు సంబంధిత నాయకులకు అధికారులకు సమాధానం ఇవ్వరు.. తానే రాజు తానే మంత్రి అన్న రీతిలో బాధ్యతలు నిర్వహిస్తున్నారు.. మరి ఏ ధైర్యంతో వారు ఆ బాధ్యతలు చేపడుతున్నారు. నేటికీ ఎవరికి అర్థం కాని విషయం. ఈ క్రమంలోనే పుల్లలచెరువు మండల అధికారి చేయని పనులు చేసినట్లుగా ఎవరితో సంబంధం లేకుండా ప్రైవేటు వ్యక్తుల పేర్లతో 100 శాతం మండల పరిషత్ నిధులను దిగమింగారనే వార్తలు మండలంలో వినిపిస్తున్నాయి. రోడ్లు వేసామంటూ,బోర్లకు మరమ్మత్తులు చేశామంటూ (అసలు బోర్లే ఎక్కడ లేవు ) నిధులను ప్రైవేటు వ్యక్తుల అకౌంట్లోకి మంజూరు చేయించి డ్రా చేసుకున్నారని వార్తలు వినపడుతున్నాయి. చివరకు ఆ మండలఅధికారి పనితీరు ఎలా ఉందంటే పంచాయతీ సర్పంచ్ల బిల్లులను సైతం డ్రా చేసుకున్నారని ఎంపీపీ నిధుల లో సైతం చేతివాట చూపారని వార్తలు వినిపిస్తున్నాయి. ఎంపీపీ నిధులనుడ్రా చేసుకున్నారని బహిర్గతం కావడంతో ఆ విషయమై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.... అందులో కూడా తన చేతి వాటాన్ని ప్రదర్శించడానికి లెక్కలు తారుమారు చేయడానికి పాల్పడుతున్నారనే వార్తలు వినపడుతున్నాయి. ప్రస్తుతం సైతం ఆ ఎం పి డి ఓ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను అడ్డగోలుగా తనకు అనుకూలంగా  ఏ ఒక్కరితో సంబంధంలేకుండా మరి డ్రా చేసుకున్నారు.... అది కూడా తనకు అనుకూల వర్గాలైన వారి పేరు మీద డ్రా చేసుకున్నానని వార్తలు పుల్లలచెరువు మండలంలో వినపడు తున్నాయి.అడ్డగోలుగాధైర్యంగా ప్రభుత్వ నిధులను తన సొంతమన్న రీతిలో ఏ విధంగా డ్రా చేసుకొని ఉన్నారని అందుకు ఆ మండల స్థాయి అధికారికి ఎవరితోడ్పాటు ఉందని ఆ మండల ప్రజానీకంప్రశ్నించుకుంటున్నారు..డ్రా చేసుకున్న ప్రభుత్వ నిధులలో ఎవరికి వాటాలు ఇచ్చారన్న విషయాన్ని ప్రభుత్వం విచారణ నిర్వహించాలని మండల ప్రజానీకం కోరుతున్నారు ... పనులుచేయకుండానే నిధులను ఎవరి ప్రోద్బలంతో ఆ అధికారి  డ్రా చేశారని వారు ఆరోపిస్తున్నారు. మరి ఏ దైర్యంతో ఆ అధికారి నిధులను డ్రా చేశారు నేటికీ ఎవరికి తెలియని విషయం. కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి మండల స్థాయి అధికారులు మాత్రం తన హవా చాటుతూనే ఉన్నారు.  అడ్డగోలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న అక్రమాలకు పాల్పడుతూ విధుల నుండి బహిష్కరిస్తున్న కూడా నియోజకవర్గంలో కొందరు అధికారుల పనితీరు మాత్రం మారడం లేదు. కానీ ఈ అధికారి  మాత్రం తనకు పై స్థాయిలో పరిచయాలుఉన్నాయని చేపట్టిన చేసిన ప్రయోగాలపై అడ్డుకునే వారు ఎవరూ లేరని బహిరంగంగానే ఆ ఎంపీడీవో తెలియజేస్తున్నారంటే ఆ అధికారికి ఎవరి స్థాయి ఏ స్తాయిలో మద్దతు ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం నియోజకవర్గ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవాలి. తాము చేపడుతున్న ప్రతి అవినీతి కార్యక్రమాలకు ఇతరుల మద్దతు ఉందని వారు బహిరంగంగానే అంటున్నారంటే రానున్న రోజులలో ఎర్రగొండపాలెం నియోజకవర్గం మాత్రం దేశస్థాయిలో ప్రథమ స్థానం పొందవచ్చు. ఇది మాత్రం ఖాయం.. ఇది నియోజకవర్గ పరిస్థితి... మరి అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకుంటారా అందుకు తోడ్పాటు అందిస్తున్న గుర్తు తెలియని షాడోలపై చర్యలు ఉంటాయా వారు అవినీతికి పాల్పడుతున్నారంటే వారికి తోడ్పాటు అందిస్తున్న నాయకులు ఎవరు.... వారిపై అంతర్గత చర్యలను తీసుకుంటారా లేదా వేచి చూడాలి.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత



- చిరు వ్యాపారులకు ట్రేడర్స్ లైసెన్స్ తప్పనిసరి
- గ్రామ అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించాలి
- ఈపిఓఆర్డీ సుకుమార్

అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 18): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం లో గల చిరు వ్యాపారస్థులకు, మాంసం దుకాణ దారులకు, టి దుకాణం వారికీ, మసాల బండి, నూడిల్స్ వంటి దుకాణ దారులకు తర్లుపాడు మండల ఈపిఓఆర్డీ టి సుకుమార్,బస్టాండ్ సెంటర్ లో గ్రామాభివృద్ధి పై గ్రామాన్ని పరిశుభ్రం గా ఉండేలా తగు సూచనలు ఇచ్చారు దుకాణం నడిపే ప్రతి ఒక్కరు చెత్తను,చికెన్ వ్యర్థము లను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదు అని హరిత రాయబారులు ప్రతి రోజు వస్తారని హరిత వాహనము ట్రాక్టర్, రిక్షా లో వేయాలని సూచించారు. గ్రామ పంచాయితీ లో చుట్టూ ఎక్కడ చెత్త వేయరాదని తెలిపారు. లేదంటే చెత్త వనరుల కేంద్రం హై స్కూల్ వద్ద కలదని అక్కడ మాత్రమే చెత్త వేయాలని సూచించారు, తర్లుపాడు పంచాయితీ కార్యదర్శి సుభాకర్ మాట్లాడుతూ గ్రామం ను శుభ్రంగా ఉంచాలి అంటే గ్రామస్థుల సహకారం తప్పనిసరి అని అన్నారు. మీ గ్రామం లో ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకొస్తే చేసే బాధ్యత మాది అని అడిగే హక్కు ప్రజలదని అన్నారు. దుకాణ యజమానులు చెత్తను చెత్త వాహనం లో వేయాలని బస్టాండ్ సెంటర్ లో పరిశుభ్రతగా ఉంచాలని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేస్తే పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం జరిమానా విధించటం జరుగుతుందని తెలిపారు. హరిత రాయబారులు రాకుంటే  మా దృష్టికి తీసుకొస్తే పంపించే బాధ్యత మాది అని అన్నారు. అనంతరం హరిత రాయబారులకు హ్యాండ్ బ్లౌజ్ లు, బూట్లు, యూనిఫార్మ్ జాకెట్స్ ని పంపిణీ చేసారు. చెత్త వనరుల కేంద్రం వద్ద సర్పంచ్ పల్లె పోగు వరాలు మెష్, పెయింటింగ్ వేయించిన చెత్త వనరుల కేంద్రాన్ని ఈపిఓఆర్డీ, పంచాయితీ కార్యదర్శి సందర్శించారు. ఈ కార్యక్రమం లో పల్లె పోగు ప్రభాకర్, దుకాణ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మనపల్లి... కోలభీమునిపాడు లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 18): మండలం లోని జమ్మనపల్లి, కోలభీముని పాడు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆయన రైతులతో కలిసి మిరప పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు.జమ్మనపల్లి,కోలభీమునిపాడు గ్రామాల రైతు సేవాకేంద్రాల యందుగ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మే నెల యందు రైతులు తమ పొలాల యందు లోతు దుక్కులు చేసుకోవాలని, భూమి సారవంతమవ్వాలంటే పచ్చిరొట్ట విత్తనాలు, జీలుగ, జనుము, పిల్లిపేసర వంటి పైర్లు వేసుకోవాలని తెలిపారు. ఈ పచ్చిరొట్ట విత్తనాలు కూడా ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మనపల్లి, కోలభీమునిపాడు రైతుసేవా కేంద్రం సిబ్బంది సంధ్యా, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 18): పట్టణానికి చెందిన షేక్ సైదాబీ ఇమామ్ ల కుమార్తె వివాహం అయిన తర్వాత దురదృష్టవశాత్తు సైదాబీ కిందపడి నడుము దగ్గర విరగడం తో మంచానికే పరిమితమైంది. వారి ఆర్థిక పరిస్థితి బాగా లేక సతమతమవుతున్న తరుణంలో సహాయం చేయమని కోరారు. వెంటనే స్పందించి రంజాన్ మాసం సందర్భంగా షేక్ మహమ్మద్ రసూల్ వారి, ధర్మపత్ని నసీమా ల ఆర్థిక సహకారంతో సైదాబీకి స్కానింగ్, మందుల ఖర్చు నిమిత్తం 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన మహమ్మద్ రసూల్ నసీమాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎవరైనా దాతలు ఇటువంటి నిరుపేద కుటుంబాలకు ఆర్థికసహాయం అందచేయాలని అనుకునే వారు 9603580633 నెంబర్ ని సంప్రదించవలసిందిగా హోంగార్డు చెన్నుపల్లి కాశయ్య కోరారు.

## కార్మిక మంత్రి వాసం శెట్టి సుభాష్ తో డాక్టర్ ఏలూరి భేటీ



### - కార్మిక ఆరోగ్య భీమా తో పాటు పలు అంశాలపై గురించి చర్చ

అగ్ని న్యూస్, అమరావతి (మార్చి 18): రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్, వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ తో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి భేటీ అయ్యారు. మంగళవారం అమరావతిలో మంత్రి సుభాష్ కార్యాలయంలో ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కార్మికులు విపరీతమైన కాలుష్యం కారణంగా క్యాన్సర్ భారిన పడుతున్నారని, కావున వారికి ప్రభుత్వం తగిన ఉద్యోగ ఆరోగ్య భద్రత కల్పించాలని డాక్టర్ ఏలూరి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.అలాగే ఆరోగ్య సమస్యల కారణంగా కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అందువల్ల వారికి భరోసా కలిగించేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. అలాగే క్యాన్సర్ నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలపై కూడా మంత్రితో చర్చించారు. రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ బలోపేతం అవుతుందన్న నమ్మకం తనకు ఉందని అన్నారు. క్యాన్సర్ మహమ్మారి పై కూడా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులందరికీ వైద్య, భీమా కల్పిస్తే వారి కుటుంబాలకు ఎంతో భద్రత కలుగుతుందని మంత్రితో అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి ప్రస్తావించిన అంశాలపై మంత్రి శుభాష్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమం గురించి ఆలోచిస్తుందని, ముఖ్యంగా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేకంగా ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలిపారు.తాను సూచించిన పలు సమస్యలపై స్పందించిన మంత్రి సుభాస్ కు బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ ఆత్మీయ సమావేశం లో ఎరిక్షన్ బాబు




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 18): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ నూతన పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ ఆత్మీయ సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాస్టర్ల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు.చర్చి నిర్మాణాలకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందేలా చూస్తామని పాస్టర్ల కు హామీ ఇచ్చారు. అనంతరం పాస్టర్లతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వేములకోట లో సిపిఎం ప్రజా చైతన్య యాత్ర



అగ్ని న్యూస్,మార్కాపురం(మార్చి 18): వెలుగొండ ప్రాజెక్టుకు రెండువేల కోట్లు ప్రకటించి త్వరితగతిన పూర్తి చేయాలని, మార్కాపురం మెడికల్ కాలేజ్ ని పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగ పడాలని, మార్కాపురం జిల్లాగా కేంద్రంగా ప్రకటించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాల నాగయ్య విజ్ఞప్తి చేశారు. మంగళవారం వేములకోట గ్రామంలో సిపిఎం ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20న జరిగే సబ్ కలెక్టర్ ఆఫీస్ నిరసన ప్రదర్శన జయప్రదం చేయాలని గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు.అలాగే గ్రామంలో ఉన్నటువంటి వేములపేట చింతకుంట్ల మధ్యలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని పేదలకు ఇవ్వాలని, ప్రధానమైన సమస్యలు పేదలు గా ఉన్న సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమిని పేదలకు పట్టాలు ఇవ్వాలని, అలాగే బీసీ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వారికి స్మశాన స్థలాన్ని కేటాయించి హద్దులు చూపించాలని తెలియజేయడం జరిగింది. ఈ విషయాలను కూడా రేపు జరిగే ధర్నా కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సిపిఎం మండల నాయకులు జనుమాల నాగయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వెలుగొండ వెంకటేశ్వర స్వామి తిరుణాల బందోబస్తు పరిశీలించిన ఎస్ఐ రాజకుమార్



**- అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు**

అగ్ని న్యూస్,కొనకనమిట్ల (మార్చి 18): వెలుగొండ వెంకటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా ఎటువంటి అసాంఘిక, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తిరుణాల ప్రదేశాన్ని కొనకనమెట్ల ఎస్సై రాజకుమార్ పరిశీలించారు. ఈనెల 21 నుండి 23 వ తేదీ వరకు జరిగే తిరుణాల్లో ఎవారైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజకుమార్ హెచ్చరించారు.తిరుణాల సందర్భంగా ట్రాఫిక్ విషయంలో పోలీసులకు సహకరించాలని ఎస్సై రాజకుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో వెలుగొండ వెంకటేశ్వర స్వామి తిరుణాల జరుపుకోవాలని కొనకనమిట్ల, ఇతర మండలాల భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజకుమార్ తో పాటు వెలుగొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాటమరాజు తిరుణాళ్ళ ఏర్పాటు పై సమావేశం



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 18): ఈ నెల 29వ తేదీన జరగనున్నటువంటి వేనూతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం గురించి మార్కాపురం బీసీ భవన్ లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆలయ కమిటీ అధ్యక్షులు పల్లెబోయిన వెంకట్రావు యాదవ్ అధ్యక్షత వహించగా పలువురు యాదవ సోదరులు పాల్గొని ప్రసంగించారు. సుమారు 30 క్వింటాళ్ల బియ్యంతో,తిరుణాళ్ళ కు వస్తున్నటు వంటి వేలాదిమంది భక్తులకు భోజన వసతిని ఏర్పాటు చేస్తున్నట్లు, ఉచిత మినరల్ వాటర్ సౌకర్యాన్ని కూడా దాతలు సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు వెంకటరాజు యాదవ్ తెలిపారు. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో పాటు ఆలయాన్ని అలంకరించి ఈ సారి నూతనంగా రెండు ఎలక్ట్రికల్ ప్రభల ద్వారా వస్తున్నటువంటి భక్తులకు ఆనందాన్ని అందజేయాలని కమిటీ తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలు రాజకీయ పక్షాల ప్రతినిధులు ఎలక్ట్రికల్ ప్రభలను ఏర్పాటు చేస్తున్నట్టుగా తమ దృష్టికి వచ్చిందని వారు దయచేసి కమిటీ వారితో సంప్రదించి స్థల సేకరణలో ఇబ్బందులు లేకుండా చూడాలని విన్నవించారు. సుమారు పది సంవత్సరాల క్రితం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అడక తిరుపాలు యాదవ్ శంకుస్థాపన చేసినటు వంటి భోజనశాలను ఇప్పుడున్న కమిటీ తీర్మానం మేరకు సుమారు 25 లక్షలు రూపాయలు వేయడంతో ఒక భోజనశాలను నిర్మిస్తున్నట్లు భక్తులందరి సహకారంతో పాటు దాతల యొక్క సహకారంతో నిర్మాణం జరుగుతున్నట్లు వెంకటరాజు యాదవ్ తెలియజేశారు. అదేవిధంగా కాటంరాజు స్వామి చరిత్రను ఒక్కొక్క పుస్తకము ఎనిమిది వందల పేజీల ప్రకారము రెండు పుస్తకాలను తయారు చేసి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కాటంరాజు నడయాడిన అనేక ప్రాంతాలు సందర్శించి ఎంతో ఉన్నతమైన ఆలోచనలతో యాదవసామాజిక వర్గపు కాటంరాజు యొక్క చరిత్రను వెలికి తీసిన బ్రాహ్మణోత్తముడు ఆచార్య తంగిరాల సుబ్బారావుని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ వారి రచనల నుండి కొంతమేర సమాచారాన్ని సేకరించి అడక తిరుపాలు యాదవ్ మరికొంత సమాచారాన్ని సేకరించుకొని వ్యవహారిక భాషలో నాలుగు పుస్తకాలను తయారు చేయడం జరిగిందని వారి అవసాన దశలో సదరు పుస్తకాలను అచ్చు వేయించడానికి అవకాశం లేకపోవడంతో ఆలయ కమిటీ బాధ్యతలుగా ఉన్నటువంటి పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ తో, వారు జీవించి ఉండగా సంప్రదించడంతో వారి యొక్క చిరకాల వాంఛను ఇప్పుడున్న కమిటీ వారితో చర్చించి వందలాది పుస్తకాలను ప్రచురణకు ఇవ్వడం జరిగిందని 29వ తేదీ జరగబోయే తిరుణాలలో వచ్చినటువంటి భక్తులకు కాటంరాజు గంగమ్మ తల్లి భక్తిరన్న తదితరుల చరిత్రలు కలిపిన ఒక పుస్తకాన్ని భక్తులకు అందుబాటు లోకి తీసుకు రానున్నామని వెంకటరాజు యాదవ్ తెలియజేశారు. గత 20 రోజులుగా అనేక వ్యయ ప్రయాసలకోర్చి తమ వ్యక్తిగత పనులన్నీ పక్కనపెట్టి యాదవ సంఘం బాధ్యులైన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కాటమరాజు ఆలయ కమిటీ కోశాధికారి గోసు వెంకట సుబ్బారావు యాదవ్, మార్కాపురం డివిజన్ యాదవ సంఘం ముఖ్యులు గుమ్మా బాలనాగయ్య యాదవ్ ఆలయ పరిసర ప్రాంతాలన్నిటినీ శుభ్రపరచి భోజనశాల నిర్మాణానికి దాతల నుండి విరాళాలను సేకరిస్తున్న సందర్భంగా వారిని అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి పాముల పోల్ రాజు యాదవ్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, మాజీ జడ్పీటీసీ సభ్యులు గుమ్మా గంగరాజు యాదవ్, కాటమరాజు ఆలయ కమిటీ బాధ్యులు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, రియల్ ఎస్టేట్ రాష్ట్ర యాదవ కార్యవర్గ సభ్యులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు పల్లెబోయిన గోపాల్ రాజు యాదవ్, బెస్తవారిపేట గాలయ్య యాదవ్, మువ్వా వెంకటేశ్వర్లు యాదవ్, నాగం వెంకటేష్ యాదవ్ లు పాల్గొన్నారు.



# గిద్దలూరు లో బ్లెడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలి - బీజేపీ



అగ్ని న్యూస్, గిద్దలూరు (మార్చి 18): గిద్దలూరు లో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ కోరారు. గిద్దలూరు ప్రాంతము లో ప్రజలు ఆపరేషన్ సమయాల లో బ్లెడ్ అవసరము అయినా అటు నంద్యాల లేక మార్కాపురం వెళ్ళవలసిన వస్తుంది కావున ప్రజల ఇబ్బందుల ను దృష్టి లో ఉంచుకొని బ్లెడ్ బ్యాంక్ ఏర్పాటుకు అవసరము అయిన అన్ని అనుమతులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. మంగళవారం నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు బ్లెడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవనాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ గిద్దలూరు పట్టణము లో బ్లెడ్ ఏర్పాటుకు ఏం ఎల్ ఎ అశోక్ రెడ్డి చొరవ తీసుకుని బ్లెడ్ ఏర్పాటుకు చర్యలకు అధికారులకు సూచించాలని కోరడం జరిగింది. అంతే కాకుండా ప్రతి పౌరుడు బ్లెడ్ అవసరము కు బ్లెడ్ డొనేట్ చేయడానికి ముందుకు రావాలని కోరారు.



# గణిత శాస్త్రము లో వనజ గోష్టి కి డాక్టరేట్

**- అభినందించిన శ్రేయోభిలాషులు**

అగ్ని న్యూస్,గిద్దలూరు(మార్చి 18) : మండలం లోని యన్.బయనపల్లె గ్రామానికి చెందిన వనజ గోష్టి (బోయిల్ల వనజ) గణిత శాస్త్రం లో డాక్టరేట్ పొందారు. గణిత శాస్త్రంలో " ఎఫెక్ట్స్ అఫ్ బౌండరీ స్లిప్ అండ్ వేరిబుల్ ఫిజికల్ ప్రాపర్టీస్ ఆన్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ అఫ్ టూ ఫ్లూయిడ్ ఫ్లోస్ ఇన్ ఎ వర్టికల్ ఛానల్ " అను అంశంలో చేసిన పరిశోధనకు గాను వనజ గోష్టి కి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లోని సత్యసాయి జిల్లాలో ఉన్న భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది. హైదరాబాద్ లోని గణిత శాస్త్ర ఆచార్యులు డాక్టర్ జి శ్రీనివాస్, పర్యవేక్షణలో చేసిన పరిశోధనలను గుర్తించి భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వనజ గోష్టి కి ఈ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది . వనజ డాక్టరేట్ పట్టా పొందడం పట్ల ఆమె మామ బోయిళ్ళ నడిపి పోలి రెడ్డి,భర్త చక్రపాణి రెడ్డి, చక్రపాణి మిత్రులు పెండెల కిరణ్ కుమార్, తుమ్మల పెంట సురేష్,దుర్గారావు,సత్యనారాయణ,కంచర్ల రవి,కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహా అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు. వనజ ప్రస్తుతం హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth

19 బుధవారం, మార్చి 2025

## జాతీయ షూటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారిణి ని అభినందించిన ఎస్పీ ఏ.ఆర్ దామోదర్



అగ్ని న్యూస్, ఒంగోలు( మార్చి 18): డిసెంబర్ – జనవరి నెలలో ఢిల్లీ లో జరిగిన 67 వ జాతీయ షూటింగ్ ఛాంపియన్ షిప్ లో 10 మీటర్ షూటింగ్ (పిస్టల్)సీనియర్, జూనియర్ మిక్స్ డ్ టీం విభాగాల్లో సిల్వర్ పతాకాలు సాధించిన కొత్తపట్నం మండలం, రంగాయపాలెం గ్రామానికి చెందిన ద్వారం ప్రణవి ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా ఖేలో ఇండియా యూనివర్సిటీ టోర్నమెంట్ లో 4 వ స్థానంలో నిలిచినందుకు అభినందనలు తెలిపారు. గతంలో కూడా జాతీయ స్ధాయిలో పతకాలు సాధించింది. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ స్ధాయిలో రెండు సిల్వర్ మెడల్‌లు సాధించడం గర్వించదగ్గ విషయమని, భవిష్యత్తులో మంచి నైపుణ్యాన్ని కనబర్చి ప్రకాశం జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని, కష్టపడి ఆడితే క్రీడల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.క్రీడలతో పాటు విద్యలో రాణించాలని, చదివే కళాశాలకుమంచి పేరు తీసుకురావాలన్నారు. పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్ధాయిలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడ ముఖ్యమేనని అభిప్రాయపడ్డారు. ప్రణవి వెంట తండ్రి జాలిరెడ్డి ఉన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలి

### - విద్యాశాఖ సమీక్షలో కలెక్టర్

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు) :రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్య అందడమే లక్ష్యంతో పని చేస్తున్నదని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, విద్యాశాఖ అదికారులతో సమావేశమై జీఓ 117, డ్రాప్ అవుట్స్ తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీవో 117ను ఉపసంహరించిన తర్వాత అందుకు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చేందుకు అవసరమైన ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ ప్రారంభించి ఇప్పటికే సన్నాహక మార్గదర్శకాల పై ఉత్తర్వులు కూడా విడుదల చేసిందన్నారు. అందుకనుగుణంగా క్షేత్రస్థాయిలో కూడా సంబంధిత విద్యా శాఖల అధికారులు, పాఠశాలల అభివృద్ధి కమిటీ ప్రతినిధులతో అధ్యయనం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల అమలుపై పిల్లల తల్లితండ్రులను సంప్రదించి వారికి వివరించి తరువాత వారి అభిప్రాయాలను తెలుసుకునేలా ఎంఈఓ లు గ్రామపంచాయతీ స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆ పంచాయతీ పరిధిలో ఉన్న పాఠశాల కమిటీల సమావేశంలో స్కూళ్ల వివరాలను వారికి అర్థమయ్యే విధంగా వివరించి నిర్ణయాలను లిఖితపూర్వకంగా ఆమోదం పొందే విధంగా అందరూ ఎంఈఓ లు చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అమలు ప్రక్రియలో మండల మరియు క్లస్టర్ కమిటీల ఏర్పాటు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ తో సంప్రదించి, తల్లితండ్రుల అంగీకారంతో ఈ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ ప్రక్రియ అమలు గురించి శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మండల విద్యా శాఖాధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువు లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా విద్యా శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. డ్రాప్ అవుట్ పిల్లలు ఎందుకు డ్రాప్ ఓట్ అవుతున్నారో గుర్తించి వారిని బడిలో చేర్పించేలా విద్యా శాఖాధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాదికారి ఎ కిరణ్ కుమార్, జిల్లాలోని మండల విద్యా శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు




## జూన్ నెలకు సంబంధించిన ఆన్ లైన్ కోటాను విడుదల చేయనున్న టీటీడీ





(అగ్ని ప్రతినిధి, తిరుపతి)

18 మార్చ్ 2025 ఉదయం 10 గంటలకు ఎలక్ట్రానిక్ డిప్

తిరిగి 20వ తేదీన ఉదయం 10 గంటల వరకు నమోదు ప్రక్రియ

మార్చి 21 తేదీన ఉదయం 10 గంటలకు మరిన్ని ఆర్జిత సేవలు విడుదల

మార్చి 21 తేదీన ఉదయం 11 గంటలకు జ్యేష్ఠాభిషేకం టికెట్లు విడుదల

మార్చి 21 తేదీన మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు విడుదల

మార్చి 22 తేదీన ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం టోకెన్లు విడుదల

మార్చి 22 తేదీన ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లు విడుదల

మార్చి 22 తేదీన మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు,దివ్యాంగుల టోకెన్లు విడుదల చేయనున్న టీటీడీ

మార్చి 24 తేదీన ఉదయం 10 గంటలకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన కోటా విడుదల


మార్చి 24 తేదీన మధ్యాహ్నం 3 గంటలకు వసతి సముదాయాల కోటా విడుదల

## ఆధార్ కార్డు నవీకరణ వేగవంతం చేయాలి



**- అధికారులతో జెసి గోపాలకృష్ణ**

అగ్ని న్యూస్, ఒంగోలు (మార్చి 18): ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ జిల్లాలో పటిష్టంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ చాంబర్ లో ఆధార్ కార్డుల నమోదు, నవీకరణ ప్రక్రియపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఆధార్ కార్డుల నవీకరణ పెండింగ్ ప్రక్రియపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలకు, వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్ జీఎస్డబ్ల్యూ, పోస్టల్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రాలన్నీ పని చేయాలన్నారు. కొత్తగా జన్మించిన శిశువుల ఆధార్ ఎన్ రోల్ మెంట్ కు సంబంధించి బర్త్ రిజిస్ట్రేషన్ బేస్డ్ ఆధార్ ఎన్రోల్మెంట్ అనే విధానాన్ని అవలంభించాలన్నారు.నవీకరణ ప్రక్రియపై ప్రజలకు తక్షణమే అవగాహన కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఏ ఆసుపత్రిలో శిశు జన్మించినప్పటికీ తక్షణమే ఆ శిశువు ఆధార్ నమోదు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అపార్ ఐడి నమోదులో పెండింగ్ ఉండరాదని ఆదేశించారు. ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ నవీకరణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి ఐసిడిఎస్ పిడి హేన సుజన, ఉదయ్ సంస్థ ప్రతినిధులు, ఆధార్ జిల్లా కోఆర్డినేటర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడి.
# ఎక్కువ భూమి..
# అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

## సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

**కంపెనీ డైరెక్టర్స్**

మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)